www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 03 | అక్టోబర్ | 2026 పేజీలు : 8

## పేద విద్యార్థులకు తోడ్పాటునందించడం అభినందనీయం



- విద్యార్థులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : విద్యార్థునుల ఉన్నత ఎదుగుదలకు తోడ్పడే సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, విద్యార్థులు తమకు లభించే ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతశిఖరాలు అదిరోహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని ఎస్ఆర్‌డిజి పాఠశాలలో స్వర్గీయ దాసరి లక్ష్మి జ్ఞాపకార్థం సంక్షేమ వసతి గృహ విద్యార్థినీలకు మిగతా 2లో..

# అక్రమ మైనింగ్‌పై అధికారులు ఉక్కుపాదం

- నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు
- కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగుమట్ల ప్రాంతంలో తనిఖీలు
ప్రజాపక్షం కథనానికి స్పందన





ప్రజాపక్షం/ ఖమ్మం : అరుదైన ఖనిజం అక్రమ తరలింపు అనే శీర్షికతో ప్రజాపక్షం దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందించి అక్రమ మైనింగ్‌పై కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు చేపట్టారు. వెలుగుమట్ల ప్రాంతంలో అరుదైన బైరటీస్ ఖనిజాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని ప్రజాపక్షం దినపత్రిక సెప్టెంబర్ 23న కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించి కలెక్టర్ దివాకర టిఎస్ అక్రమ మైనింగ్‌పై తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వెలుగుమట్ల ప్రాంతంలో మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు మిగతా 2లో..

# మతోన్మాదంతో దేశానికి పెనుముప్పు

- పాలకులుగా గాడ్సే వారసులు
- సిపిఐ నేత బాగం



ప్రజాపక్షం/ ఖమ్మం : మతోన్మాదంతో దేశానికి పెను ముప్పు పొంచి ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గాంధీని హత్య చేసిన గాడ్సే అనుయాయులు దేశాన్ని ఏలుతుండడంతో తప్పును ఒప్పుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుందని ఆయన తెలిపారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మత సామరస్యాన్ని కాపాడండి, లౌకిక వాదాన్ని పరిరక్షించండి అనే నినాదంతో గాంధీ విగ్రహం వద్ద శాంతియుత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతిని మత సామరస్య దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భారతదేశ లౌకిక వాదానికి బిజెపి తూట్లు పొడుస్తుందని మెజార్టీ, మైనార్టీ ప్రాతిపదికన రాజకీయ లబ్ది పొందెందుకు ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం మిగతా 2లో..

# కూలీల ఆటోను ఢీకొట్టిన టిప్పర్

- ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- 12 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన సిపిఐ నేతలు





2లో



ఓటరు మహాశయులకు విన్నపం...!
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ
ఖమ్మం జిల్లా శాఖ ఎన్నికలు-2026



డా॥ వెలిగేటి చంద్రమోహన్ గారు
బ్యాలెట్ SL నెం. 36

"మానవత్వం ద్వారా శాంతికి" అనే సేవాతత్పరతను గుర్తిద్దాం.. సేవను ప్రోత్సహిద్దాం. నిరంతరం సమాజ సేవకులనే అఖండ మెజార్టీతో గెలిపిద్దాం.. మానవతావాదానికి పర్యాయపదం రెడ్‌క్రాస్.. ఈ పోస్టులు అలంకారమైన పదవీ చిహ్నం కావు. రెడ్‌క్రాస్ మహత్తర సేవాపథంలో ఉద్యమ స్ఫూర్తితో అవిశ్రాంతంగా కృషి చేస్తున్న డా॥ వెలిగేటి చంద్రమోహన్ గారిని వారి బృందాన్ని గెలిపించడం మన బాధ్యత.

జనశ్రేయానికి.. జనం మెచ్చే అమూల్య సేవలందించిన ఘన చరిత్ర ఈ బృందం సొంతం. జిల్లాలో రెడ్‌క్రాస్‌కి గుర్తింపు తెచ్చిన సేవామూర్తులు. వీరి సారధ్యంలో ఎన్నో ప్రజోపయోగ సేవలు. విడిఓస్ కాలనీలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫీసు ఏర్పాటు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎన్నో అవిశ్రాంతమైన సేవలు... అవగాహన కార్యక్రమాలు. అవసరమైన మందులు.. నిత్యావసరాలు అందించి ఈ బృందం మన్ననలు పొందిన వైనం. మున్నేరు ముంపుకు గురైన 23 గ్రామాల ప్రజలకు, ఖమ్మం నగరంలోని కాలనీ వాసులకు లక్షలాది రూపాయల విలువైన నిత్యావసర సరుకులు, వంట పాత్రలు, ఆహార పదార్థాలు, దుప్పట్లు పంపిణీ చేసిన ఘనత. మారుమూల గ్రామాలలో 122 పైగా ఉచిత వైద్య శిబిరాలు. ఉచిత మందుల పంపిణీ, రక్తదాన శిబిరాల నిర్వహణ, రక్తదానంతో ఎందరికో ప్రాణదానం, సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ చేసిన ఘన నేపథ్యం. మానవతా దృక్పథంతో టిబి రోగులకు వితరణ శీలత ఈ బృందంలోని అందరూ నిత్య ప్రజాక్షేత్రంలో ఉండేవారే... సేవ చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండేవారే.. జిమ్, టివి, లైబ్రరీ, డాక్టర్స్ రూం, గేమ్స్ రూం వంటి వసతులతో ఒక డే కేర్ సెంటర్‌ను గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిచే ప్రారంభం చేయించిన ఘనత ఈ బృందానిదే. సీనియర్ సిటిజన్స్‌కి మధ్యాహ్నం భోజనం ఇవ్వడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గొప్ప గుర్తింపు పొందింది డా॥ వెలిగేటి చంద్రమోహన్ గారి బృందం. గుర్తుంచుకోండి మన జిల్లా రెడ్‌క్రాస్‌ను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపగల సత్తా, సాధికారత, దీక్షాదక్షతలు పుష్కలంగా ఉన్న ఈ టీమ్‌ను గెలిపించడం మన బాధ్యత, మన కర్తవ్యం. అందుకే డా॥ వెలిగేటి చంద్రమోహన్‌గారి బృందాన్ని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం.. నిజమైన నిత్య సమాజ సేవకులకు పట్టం కడదాం..

డా॥ వెలిగేటి చంద్రమోహన్‌గారి ప్యానెల్ అభ్యర్థులు



బ్యాలెట్ నెం. 1 అత్తలూరి గోవర్ధన్ రావు
బ్యాలెట్ నెం. 5 గజేంద్రుల నాగేశ్వరరావు
బ్యాలెట్ నెం. 10 కాలవ శ్రీనివాస్ నందన్
బ్యాలెట్ నెం. 16 కొత్త సత్యనారాయణ రెడ్డి
బ్యాలెట్ నెం. 18 కె. లింగమూర్తి
బ్యాలెట్ నెం. 21 మూలగుండ్ల శ్రీహరి
బ్యాలెట్ నెం. 23 కేదాసు నర్సయ్య
బ్యాలెట్ నెం. 25 టి. రాఘవయ్య
బ్యాలెట్ నెం. 26 రామడుగు రవీందర్‌రావు
బ్యాలెట్ నెం. 28 సాధినేని జనార్ధన్ రావు
బ్యాలెట్ నెం. 29 సాధినేని వెంకటేశ్వరరావు
బ్యాలెట్ నెం. 32 పి. సుధాకర్
బ్యాలెట్ నెం. 33 జి. సూర్యప్రకాశ్‌రావు
బ్యాలెట్ నెం. 37 జిల్లా వెంకటేశ్వర్లు

నిలువెత్తు సేవా భావనే స్ఫూర్తిగా సాగుతున్న మన బృందాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం.! పట్టం కడదాం.!!
SERVICE MOTTO ONLY
గమనిక: ఓటు వేసేటప్పుడు ఆధార్ కార్డు వెంట తప్పనిసరిగా తీసుకొని రావలెను.

పోలింగ్ తేది: 04-10-2026, ఆదివారం, ఉ॥ 8 గం॥ల నుండి మం॥ 3 గం॥ల వరకు
వేదిక: TTDC భవనం, వైరా రోడ్, ఖమ్మం
ఇట్లు: మిత్రులు, శ్రేయోభిలాషులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ & డా॥ చంద్రమోహన్ మిత్ర బృందం

# అక్రమ మైనింగ్‌పై అధికారులు ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి) లేకుండా అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారు.


అరుదైన ఖనిజం.. అక్రమ తరలింపు..!


అరుదైన ఖనిజం..అక్రమ తరలింపు..!

**అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం..**

అక్రమ మైనింగ్‌ను సహించేది లేదని ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలో ప్రైవేటు వెంచర్, పట్టా భూముల్లో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బైరటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించారన్నారు. చిన్న చిన్న గుంటలు తీసి లభించిన బోల్డర్లను పగులగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారికి నోటీసులు జారీ భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు తెలిపారు. అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## కూలీల ఆటోను ఢీకొట్టిన టిప్పర్

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : బతుకుదెరువు కోసం కూలికి వెళ్లి ఆటోలో తిరిగి వస్తున్న వారిని ఎదురుగా వస్తున్న ఓ టిప్పర్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌కు చెందిన కొంత మంది కూలీలు శుక్రవారం రఘునాథపాలెం మండలం పంగిడి సమీపంలోని పత్తి తీసేందుకు కూలికి వచ్చారు. తిరిగి వెళ్తుండగా కోయచలక దాటి కామంచికల్ వెళ్లే దారిలో ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. దీనితో దొంతసరపు భారతమ్మ (58) అక్కడికక్కడే మృతిచెందింది. మాదాసు రమణ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉంది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిలో యారసంగి రమణ, యారసంగి పార్వతి, పల్లె రాములమ్మ, బొమ్మగాని నారమ్మ, కోళ్ల లక్ష్మి, దండు వీరలక్ష్మి, కోళ్ల ఉమారాణి, యాసారపు ధనమ్మ, పురియాల కళమ్మ, యాసారపు లక్ష్మి, కొంపెల్లి మంగమ్మలు ఉన్నారు. మరణించిన భారతమ్మకు భర్త, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే సిపిఐ నాయకులు ఘటన స్థలంకు చేరుకుని బాధితులను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వద్ద సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ మండల నాయకులు ఎస్‌కె సాయి, పల్లె నర్సింహా, దేవరపల్లి వెంకటకృష్ణ తదితరులు పరామర్శించారు. బాధితులకు న్యాయం చేయాలని క్షతగాత్రులకు సరైన వైద్య చికిత్స అందించాలని హేమంతరావు డిమాండ్ చేశారు.

**ప్రమాదంపై పొంగులేటి ఆరా...**

ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రమాదం గురించి ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. భారతమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి దయాకర్‌రెడ్డి పరామర్శించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్రమాద వివరాలను తెలుసుకుని బాధిత కుటుంబాలకు సరైన రీతిలో వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన స్థలాన్ని ఖమ్మం ఏసిపి రమణమూర్తి, ట్రాఫిక్ సిఐ శివప్రసాద్, ఆర్అండ్‌బి అధికారులు పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుత ప్రదర్శన



ప్రజాపక్షం/వైరా: వైరాలో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని టియుడబ్ల్యుజె(ఐజెయు) ఆధ్వర్యంలో వైరా గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు హెల్త్‌కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల శాంతియుత ప్రదర్శన కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చల్లా కృష్ణారావు, ఎమ్మార్పీస్ నాయకులు పూర్ణకంటి రామారావు, పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, పులి కృష్ణార్జున్‌రావు, షేక్ అతావుల్లా, యూనియన్ బాధ్యులు గద్వాల రవీందర్, గొల్లమండల బాబు, నల్లమోతు శ్రీనివాసరావు, ఎస్.లక్ష్మణచారి, ఆత్మకూరు శేషగిరి, వెంకట్, అక్కిశెట్టి రవితేజ, చింతల వసంతరావు, ఎస్.నాగేశ్వరరావు, కె.నాగరాజు, వెంకట్, ఆదూరి ప్రభాకర్‌రావు, మోదుగు వినోద్, మొరుగు కృష్ణ, మోదుగు గోవింద్, రేచర్ల నాగరాజు, జగదీష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాపక్షం/మధిర: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టియుడబ్ల్యుజె) నాయకులు డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మధిరలో టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో మధిర ఎస్సీ కాలనీలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనికోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడతామని తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాగి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజి యోగేష్, పార్వపు అరుణ్, సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశికుమార్, సుంకర సీతారాం, నాళ్ల శ్రీనివాసరావు, దుబాసి రాజేష్, వేములకొండ రాము, వేముల నవీన్, రావూరి కృష్ణప్రసాద్, పల్లపోతు ప్రసాదరావు, తలారి రమేష్, మిరియాల నరేష్, లిక్కి రవి, పబ్బతి జగదీష్, కోనా నర్సింహారావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహారావు, కోటా వెంకట్, వేల్పుల రామారావు, ఇరుగు పుల్లారావు, మందా అశోక్, తాళ్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు తోడ్పాటునందించడం అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి) వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా దాసరి లక్ష్మీ కుమారుడు దాసరి వెంకటేశ్వర్లు, దాసరి కృష్ణవేణి సమకూర్చిన వస్త్రాలను ఆయన అందజేశారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ పేద విద్యార్థులు కష్టపడి చదువుకుని సమాజంలో ఉన్నతస్థాయికి ఎదగడమే నిజమైన విజయమన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అధికారులు అన్ని వేళలా నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. వీటితో పాటు ఉత్తమమైన విద్య నిత్యం అందేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని, సమాజ శ్రేయస్సు కోరే ప్రతీ ఒక్కరూ ఇటువంటి పనులకు సహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఎస్‌కే షాహేద్, జిల్లా నాయకులు ఎం వినయ్, సంజయ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదంతో దేశానికి పెనుముప్పు

(మొదటిపేజీ తరువాయి) శాంతియుత పద్ధతిలో పోరాడి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహాత్మా గాంధీ పేరును పలు పథకాలకు తొలగించడం ద్వారా గాంధీని కనుమరుగు చేయలేరని ఆయన స్పష్టం చేశారు. మత సమైక్యత కోసం ఆయన పాటుపడ్డారని హేమంతరావు తెలిపారు. బిజెపి మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మైనార్టీలను ఇబ్బందులు పెట్టే చర్యలకు పూనుకుంటుందని ఏకంగా సర్ పేరుతో ఓటు హక్కును తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆయన తెలిపారు. ఒక పక్క పథకాల్లో వివక్ష మరో పక్క ఓట్ల తొలగింపు, మరో పక్క ఉన్మాద చర్యలకు బిజెపి పాల్పడుతుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ లౌకికవాద పరిరక్షణకు కృషి చేస్తుందని హేమంతరావు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి, యానాలి సాంబశివరెడ్డి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, గాదె లక్ష్మీ నారాయణ, తాటి నిర్మల, మద్దోజు శ్రవణ్, కుమార్, భూక్యా రవీందర్ పాల్గొన్నారు.

## గాంధీ జయంతిని మతసామరస్య దినోత్సవంగా జరపాలి



ప్రజాపక్షం/మధిర: గాంధీ జయంతిని మతసామరస్య దినోత్సవంగా జరపాలని బెజవాడ రవి పిలుపునిచ్చారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన మహనీయుడు, అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధిని ప్రజలందరూ కూడా గుండెల్లో పెట్టుకుంటే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రం ఆయన ఫొటోని స్వచ్ఛభారత్ పేరుతో చెత్త మోసే రిక్షాలకి, ట్రాక్టర్లకి ఫోటోలుగా పెట్టి అపహాస్యం చేశారని బెజవాడ రవి విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజన్, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు బుజ్జి, అక్కులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/సత్తుపల్లి: అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ ఆర్థిక సాయం అందించాలని సత్తుపల్లి ఐజేయూ యూనియన్ ప్రతినిధులు కోరారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రింట్ మీడియా అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్ అధ్యక్షతన మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ తడికమళ్ళ దేవ మాట్లాడుతూ ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నారని, త్వరలోనే తీపి కబురు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు సతీష్, యూనియన్ బాధ్యులు కందుల గురవయ్య, మునీర్, పాలకుర్తి శ్రీను, లింగగిరి రామకృష్ణ, భళ్లెం చిరంజీవి, కోట అశోక్, తడికమళ్ల అప్పారావు, బీవీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలులో రసాభాసగా గ్రామసభ

**- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం**




ప్రజాపక్షం/తిరుమలాయపాలెం: మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. ఇదదిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కమిటీల పనితీరుపై పాలక వర్గ సభ్యులు, గ్రామస్థులు అధికారులను ప్రశ్నించడంతో అధికార, ప్రతిపక్ష వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామ పంచాయతీకి సరైన సమాచారం, ప్రమేయం లేకుండా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతుందని పాలకవర్గ సభ్యులు ప్రశ్నించారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి న్యాయం జరిగేలా ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కామల్ల సువార్త, ఉప సర్పంచి చామకూరి రాజ్‌కుమార్, ఏపీఓ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మాధవి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు..!

**-ప్రారంభానికి ముందే పగుళ్లుబారిన ముష్టికుంట్ల సీసీ రోడ్డు**
**-అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం**





**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో స్మశాన వాటిక నుంచి ఖమ్మం బోనకల్ అర్అండ్‌బి రోడ్డు వరకు ప్రభుత్వ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం కాంట్రాక్టర్ల అక్రమాలకు, నాసిరకం పనులకు నిదర్శనంగా మారింది. రోడ్డు ప్రారంభానికి ముందే అడుగడుగునా నిలువునా, అడ్డంగా పగుళ్లు తేలి ఊడిపోతుంది. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా చుట్టేసిన ఈ నిర్మాణం పట్ల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### -రూల్స్ పక్కనబెట్టి..జేబులు నింపుకొని....

రోడ్డు నిర్మాణంలో వేయాల్సిన కాంక్రీట్ మిశ్రమం, సిమెంట్ నిష్పత్తులను పూర్తిగా పక్కనబెట్టి పనులు కానిచ్చేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాణ్యమైన క్యూరింగ్ చేయకపోవడం, సరైన పునాది లేకుండానే కాంక్రీట్ వేయడంతో నిర్మాణం పూర్తయిన కొద్దిరోజులకే రోడ్డు బీటలు వారింది. ప్రజల సోమ్మును నాణ్యత లేని పనులతో కాంట్రాక్టర్లు స్వాహ చేస్తుంటే, పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం క్షేత్రస్థాయికి రాకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

### విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు..

ప్రజాధనాన్ని నీళ్లలా ఖర్చు చేస్తూ నాసిరకం పనులు చేపడతున్న కాంట్రాక్టర్‌పై పర్యవేక్షణలో విఫలమైన అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలని ముష్టికుంట్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పగుళ్లు తేలిన ఈ నాసిరకం రోడ్డును తొలగించి, పక్కా నాణ్యతా ప్రమాణాలతో కొత్తరోడ్డును నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



**ప్రజాపక్షం/ముదిగొండ:** గాంధీ జయంతిని పురస్కరించుకుని ముదిగొండ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు వైద్య సిబ్బంది గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి అశోక్ గాంధీజీ చిత్రపటానికి పూలు వేసి సిబ్బందితో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ముదిగొండ:** గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ప్రజలు వీబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయ సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ముదిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడారు. వీబీజీ రాంజీ పథకం ద్వారా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల వర్షపు నీటిని సంరక్షించడంతోపాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భవిష్యత్‌లో నీటి ఎద్దడి సమస్యను తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా రైతులు, కూలీలు, గ్రామీణ ప్రజలు ఉపాధి పొందడంతోపాటు గ్రామాల్లో అవసరమైన పనులను చేపట్టుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కట్టకూరు ఉపేందర్, ఎంపీఓ రామకృష్ణ, పశువైద్యాధికారి అశోక్, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూవివాదంలో మోటమర్రి-గోవిందాపురం(ఎ) రహదారి





**ప్రజాపక్షం/బోనకల్:** లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు పూర్తయినా.. రాకపోకలకు మాత్రం ఆటంకాలు తొలగడం లేదు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో మోటమర్రి నుంచి గోవిందాపురం(ఎ) వరకు రూ.422.15 లక్షల వ్యయంతో నిర్మించిన 4.5 కిలోమీటర్ల బిటీ రోడ్డు ఇటీవల పూర్తయింది. అయితే సర్వే నంబర్ 144 పరిధిలో నెలకొన్న భూవివాదం కారణంగా రహదారి వినియోగానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. మోటమర్రికి చెందిన అంగిరపు వెంకటేశ్వర్లు తన భూమి మీదుగా రహదారి నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించినట్లు స్థానికులు తెలిపారు. కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. అయితే సదరు ప్రాంతంలో గతంలో డొంక రహదారి ఉండేదని, దాని మీదు గా రైతులు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు రాకపోకలు సాగించేవారని స్థానిక రైతులు చెబుతున్నారు. రహదారి పూర్తయినప్పటికీ వివాదాస్పద ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు, పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవార వివాదస్పద స్థలంలో సుబాబుల్ పంటను తొలగిస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న ఇరు గ్రామాల రైతులు అక్కడికి చేరుకున్నారు. సమస్యపై స్పష్ట త వచ్చే వరకు ఆ మార్గంలో రాకపోకలు సాగించవద్దని కోరినట్లు తెలిసింది. రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులను పరిశీలించి రహదారి వివాదానికి అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, గోవిందాపురం(ఎ)కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాగం నాగేశ్వరరావు, వడ్డెబోయిన సతీష్, ఇనరం వినోద్, ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని ఉప్పలచెలక లోని యుపియస్ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికావటం పెనుబల్లి వైద్యశాల లో చికిత్స పొందటం జరిగింది. గురువారం పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యం అందించారు. విచారణ లో పాఠశాల నిర్వహణ, భోజనశాల అపరిశుభ్రంగా ఉండటం పట్ల పాఠశాల కు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు కు జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీస్ లు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, శుభ్రత పరిశుభ్రత పట్ల అశ్రద్ధ వహించినదుకు హెచ్ యం హేమలత, టి శ్రీ నివాస్, బి హరి ప్రసాద్‌లకు నోటుసులు జారీ చేసినట్లు యంఇఓ మోహనరావు తెలిపారు.

# ఐజేయూ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు వినతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని నాయుడుపేట బైపాస్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజేఐజేయూ ఇచ్చిన పిలుపుమేరకు వినతిపత్రాన్ని ఖమ్మంరూరల్ మండల కమిటీ తరుపున శుక్రదవారం అందజేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి, అణచివేత ధోరణితో పాటు జర్నలిస్టులకు సంక్షేమ పథకాల అమలులో చూపుతున్న వివక్షను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి జర్నతిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను అందించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏజేయూ నాయకులు, ఖమ్మంరూరల్ విలేకరులు నర్సింగ్ రంగారావు(ఆంధ్రప్రభ), బంక అశోక్(ప్రజాపక్షం), రెబ్బగొండ్ల గోపి(విశాలాంధ్ర) పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఎమ్మెల్యే రాగమయి**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలు ఆనందంగా ఉంటాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం ఉప్పలచెలక లో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ అబద్దాలు తప్పుడు ప్రచారం చేస్తుందని ఆమె ఆరోపించారు. ప్రతి కుటుంబం ఇంటిలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతున్నాయని, ఫ్రీ బస్సు, ఉచిత కరెంట్, రైతు పథకాలు సన్నబియ్యం, బోనస్ వంటి అనేక పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు ప్రతిపక్ష పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలని ప్రజలకు సూచించారు. మండలం లో వియం బంజర లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రూ 45 లక్షల ఐదు వేల విలువ గల చెక్కులను 45 మంది లబ్ది దారులకు అందించారు. లింగగుడెం, ఉప్పలచెలక, లంకపల్లి లో కళ్యాణలక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరభద్రనాయక్, ఎంపీడీఓ వీరాస్వామి, మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, బుక్క కృష్ణవేణి, రాజబోయిన కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వానాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ జయంతి



**ప్రజాపక్షం/చింతకాని :** దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను చింతకాని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు అధికారులు మహ్మాత్మా గాంధీ చిత్రపటాలకి, విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు. చింతకాని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, నాయకులు కొప్పుల గోవిందరావు, మడుపల్లి భాస్కర్, గాంధీ పథం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, సర్పంచులు కిలారు మనోహర్‌బాబు, లోయ ఉపేందర్, జోనల్ ఇంచార్జ్ ఆలస్యం బసవయ్య, నెల్లూరి కోటి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటు నమోదుపై బిఆర్‌ఎస్ దృష్టి

**- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : లింగాల**



**ప్రజాపక్షం/ముదిగొండ:** ఖమ్మంనల్గొండవరంగల్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా వనంవారి కృష్ణాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన మాజీ సొసైటీ ఛైర్మన్ బత్తుల వెంకట్రావు నివాస ప్రాంగణంలో జరిగిన సమావేశానికి మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్, మధిర నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిష్టాపురం బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కమల్‌రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ..మండల పరిధిలో సుమారు 2,100మంది పట్టభద్రులు ఉన్నారని, ప్రతీ 100 ఓట్లకు ఒకరిని గ్రామస్థాయి ఇంఛార్జిగా నియమించి ఓటు నమోదు ప్రక్రియను సమన్వయం చేసినట్లు తెలిపారు. ఈ సారి పట్టభద్రుల ఓటరుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతీ ఒక్కరి ఓటు నమోదు జరిగేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జిల్లా నాయకుడు బంకా మల్లయ్య, మాజీ సొసైటీ ఛైర్మన్ బత్తుల వెంకట్రావు, మాజీ బీసీ విభాగం అధ్యక్షుడు తోట ధర్మా, మాజీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కే.ఖాజా, మండల నాయకులు మందారపు వెంకన్న, కోడె బాబు, మాజీ గ్రామ అధ్యక్షులు, ఇంఛార్జులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో గాంధీజీకి వినతి



**ప్రజాపక్షం/చింతకాని :** టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు చింతకాని మండల ఐజేయూ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి శనివారం వినతిపత్రం అంజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు గార్లపాటి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి, అణచివేత ధోరణితో పాటు జర్నలిస్టులకు సంక్షేమ పథకాల అమలులో చూపుతున్న వివక్షను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను అందించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏజేయూ నాయకులు పెరిక నాగేశ్వరరావు, మంద శివకృష్ణ, జొన్నలగడ్డ మల్లీశ్వరి, అలవాల వెంకటనర్సయ్య, తూము నర్సింహారావు, అంబటి శాంతయ్య, గడ్డం విజయ్, వేల్పుల కోటేశ్వరరావు, గండారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10కోట్ల విలువైన భూమిపై వివాదం

## రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో సుమారు రూ.10కోట్ల విలువైన భూమిపై వివాదం నెలకొంది. తమ గ్రామానికి చెందిన ఓ భూమిని ఓ వ్యక్తి తనదంటూ ఫెన్సింగ్ వేసుకునేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ఈ వ్యవహారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..పొన్నెకల్లు రెవెన్యూలోని సర్వే నెంబర్ 405లో సుమారు 5ఎకరాల భూమి గతంలో గ్రామాని చెంఇన పెద్ద లచ్చయ్యకు ఉన్నట్లు చెబుతున్నారు. అయన 189లో తన అవసరాల నిమిత్తం హైదరాబాద్‌కు చెందిన సీసీ పరిశ్రమ వ్యక్తికి 1994లో ఆ భూమిని గ్రామానికి ఇచ్చినట్లు గ్రామస్థులు పాస్‌బుక్ ఉందంటూ సదరు భూమికి ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నంచడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. భూమి విలువ భారీగా పెరగడంతోనే ఈ వివాదం తెర పైకి వచ్చిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం నేపథ్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

### ప్రభుత్వం ఖాతాలోనే పరిహారం...

సదరు భూమి మీదుగా గతంలో ఎన్ఎస్పీ కాలువ వెళ్లిన సమయంలో చెల్లించాల్సిన నష్టపరిహారం భూ యజమానికి అందకుండా ప్రభుత్వ ఖాతాలోనే ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అనంతరం అదే భూమి పరిధిలో నుంచి జాతీయ రహదారి వెళ్లినప్పటికీ, అందుకు సంబంధించిన పరిహారం కూడా ప్రభుత్వ ఖాతాలోనే ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఇలా ప్రభుత్వ అవసరాలకు పోగా సుమారు ఎకరంనర వరకు మిగిలినట్లుగా తెలిపారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

### ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలి...

భూమిని గ్రామానికి ఇచ్చినట్లు సంబంధిత యజమాని కుమారుడు గతంలో తెలిపినట్లుగా గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భూమికి సంబంధించిన పాత రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్, పరిహారం వివరాలను పరిశీలించాలని కోరుతున్నారు. భూమి విషయంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై తహశీల్దార్ వినయేందర్‌రెడ్డిని వివరణ కోరగా...అది పట్టా ల్యాండ్ కనుక సివిల్ వివాదమని, ఎవరిది అన్నది కోర్టులో తేల్చుకోవాలన్నారు.

# రైతులు ఫారంపాండ్లు నిర్మించుకోవాలి

-అదనపు కలెక్టర్ విద్యాచందన



ప్రజాపక్షం/చండ్రుగొండ: రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు నిర్మించుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా నీటి, భూగర్భజలాల కొరతను అధిగమించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. మద్దుకూరు గ్రామ పంచాయితీలో శుక్రవారం నిర్వహించిన వీబీజీ రామ్ జీ గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ కింద పని కోరిన ప్రతి కూలీకి పని కల్పించడంతోపాటు 125 పనిదినాలు అందించనున్నట్లు తెలిపారు. గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఉందని కొందరు గ్రామస్తులు ఆరోపించారు. స్పందించిన ఎంపీడీవో అశోక్ గుడిసెల్లో నివసిస్తున్న అర్హులకు ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామసభలో ఆమోదించిన పనులను వీబీజీ రామ్‌జీ కింద చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొడెం కృష్ణవేణి, ఎంపీఓ ఖాన్, పంచాయితీ కార్యదర్శి కృష్ణకుమారి, ఏపీఓ శ్రీనివాస్, టీఏ రాము, ఎఫ్ఏ మల్లయ్య, గుంపెన సొసైటీ వైస్ ఛైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలి

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి



ప్రజాపక్షం/మణుగూరు: మత సామరస్యం ను కాపాడాలని గాంధీజీ పోరాట స్ఫూర్తి తో ప్రజా స్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు శుక్రవారం మణుగూరు లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజల ఓటు హక్కు రక్షించుకోవాలని దీని కోసం గాంధీజీ ఇచ్చిన అహింస వాదంతో ముందుకు సాగాలని, గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు తన సిద్ధాంతాలను అమలు చేస్తూ ప్రజల చేతుల ఓటు హక్కు కాపాడుకోవాలని దీని కోసం అందరూ పోరాడాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓట్లను తొలగించడం సరైన పద్ధతి కాదని, ఓటు హక్కును చట్టబద్ధత అని, అందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్నటు వంటి దేశం మనదని నీ మతాలకు ప్రాంతాలకు కులాలకు అతీతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జీవించే హక్కు ఉందన్నారు, మతాలను ఒకరిపై ఒకరు మీద రుద్దే హక్కు ఎవరికీ లేదన్నారు. రాజ్యాంగానికి కట్టుబడే అందరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహాయ చింతల దశరథం, కార్యదర్శి ఏఐటియుసి మండల అధ్యక్షులు రాయల బిక్షం, నాయకులు కొత్తపల్లి సీతారాములు, ఎస్టీ ఉమర్, అదెర్ల రాములు, ఎస్కే నాయుడు, మండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలు, అహింసా మార్గంలో సాగించిన స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మీ, ఉప సర్పంచ్ అశోక్, జీపీఓ శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అనుమతి, ప్రతినిధులు ఎదల వెంకటేశ్వర్లు, చల్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



ప్రజాపక్షం/అశ్వాపురం: మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొండికుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీఓ ముత్యాలరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లెలమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం గ్రేటర్ ఆధ్వర్యంలో, అశ్వాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1986, 87 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. అశ్వాపురం కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలోనూ జయంతి కార్యక్రమం నిర్వహించి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమాల్లో నాయకులు, అధికారులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సారపాక ప్రధాన కూడలిలో మహాత్మాగాంధీ 157వ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాల్లో గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారని పేర్కొన్నారు. స్వదేశీ ఉద్యమం, దండియాత్ర, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆయన పాత్రను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు మారం వెంకటేశ్వరరెడ్డి, ఐటీసీ పీఎస్పీడీ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వారాల వేణు, దిశా కమిటీ సభ్యులు బానోత్ మురళీకృష్ణ, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మనీషా లక్ష్మీ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/కారేపల్లి: బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్ష్మీ జన్మదిన వేడుకలను కారేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దొంకెన రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, తాత వెంకన్న, లకావత్ లక్ష్మణ్, సోమందల నాగరాజు, జరపల అచ్చు, బానోత్ మోహన్, తెలగర్గ రామారావు, జడల కళ్యాణ్, జుంకీలాల్, పాలిక వీరస్వామి, బర్మావత్ కోటి, మూతి కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకటేష్, భగవాన్ లాల్, హరీష్, మునేందర్, రాజు, ఉపేందర్, వినోద్, మధు, శ్రీకాంత్, ప్రసాద్, రమేష్, సత్యనారాయణ, పూర్ణ, ఎస్ రవీందర్‌రెడ్డి, శివరాత్రి బాబు, పొదుగు హరీష్, రాజేష్, గంగారబోయిన మురళి, తొగర రమేష్, పొక్కిలి యుగేందర్, పోతు రాములు, వినీత్, మదన్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/కారేపల్లి: తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల మహాసభ కారేపల్లి భాగం రామనర్సయ్య భవన్‌లో అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షుడిగా బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా లరామచంద్రనాయక్, భూక్యా తోప్యానాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్‌సింగ్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కేలోత్ రవినాయక్, మాలోత్ బాలునాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్, సభ్యులుగా బానోత్ శ్రీను, బాలు, తదితరులు ఎన్నికయ్యారు. మహాసభలో గిరిజన తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి ప్రత్యేక పంచాయితీ భవనాలు, కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి, మాణిక్యారం లేదా చీమలపాడులో పీహెచ్‌సీ ఏర్పాటు, పోడు రైతులకు విద్యుత్, బోర్లు, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, సేవాలాల్ విజ్ఞాన కేంద్రానికి ఎకరం స్థలం, ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న గిరిజన ఉద్యోగులను క్రమబద్ధీకరించడం, ఆశ్రమ పాఠశాలలను, తండాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ప్రముఖ వ్యాపారస్తులు ఆర్యవైశ్య సంఘం నాయకులు గొరిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వతంత్ర పోరాటంలో ముందుండి భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చారని అలాంటి మహాత్ముని జయంతి వేడుకలు జరపడం చాలా సంతోషకరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుష్మితతో నాయకులు నర్సిల్ల వెంకన్న, భరత్ ప్రశాంత్, సాయి, సంపత్, ముత్తిలింగం, శ్రీనివాస్, మంగ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



- త్వరలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి
- ఇప్పటికే గుర్తించిన పది ఎకరాల స్థలానికి త్వరలో రక్షణ గోడ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం శుక్రవారం జిల్లాకేంద్రంలో టియూడబ్ల్యూజె ఐజేయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరశంఖం కార్యక్రమంలో భాగంగా ఐడీఓసి సమీపంలోని ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాషా హాజరయ్యారు. టియూడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగు వెంకటరత్నం, జునుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాషా మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలుగులోనికి తీసుకొచ్చే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజా స్వామ్యానికి నాల్గో స్తంభంగా నిలుస్తూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం భద్రత హక్కుల పరిరక్షణకై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని, జర్నలిస్టుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వాలు సంక్షేమ చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన నాడే వారి నిజమైన హక్కులను పాలకులు కాపాడినట్లు అవుతుందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అసెంబ్లీ పలుమార్లు ప్రస్తావించారని చెప్పారు. సింగరేణిహెడ్ ఆఫీస్ ప్రక్కకు 10 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల కాలనీకి ఇచ్చేందుకు సిద్ధం చేసి పెట్టామని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు కోసం ఆ స్థలాన్ని వినియోగించాలని చూసినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ స్థలాన్ని జాగ్రత్త చేస్తున్నామని తెలిపారు. ఎన్ని సమస్యలున్నా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలపై అనేక వార్తలు రాస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో రాజకీయ పార్టీలన్నీ చిత్తశుద్ధితోనే ఉన్నాయని, బిపిఎల్ కోటాలో ఆ స్థలాలను కేటాయించేందుకు కృషి జరుగుతోందన్నారు. జర్నలిస్టుల సంఘాలు ఒక ప్రత్యే కమిటీగా ఏర్పడి అర్హులైన వారందరి పేర్లతో జాబితాను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.అనంతరం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సమస్య త్వరలో ఓ కొలిక్కివ వచ్చే అవకాశం ఉందన్నారు. కేటాయించిన స్థలానికి ముందుగా రక్షణ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టు సంఘాలన్నీ ఒక తాటిపైకి రావాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, తాను స్వయంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు పదేళ్లపాటు జర్నలిస్టుల సమస్యలను గాలికొదిలేశారని యద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, బిజెపి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులతో పాటు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, నాగచంద్ర, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు పందా సత్యనంద్, శంకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు అబ్బూరామ్, కార్యదర్శి నక్క శ్యామ్‌సన్, పినపాయ నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, జూలూరుపాడు మండల కార్యదర్శి సిహెచ్ నర్సింహారావు, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోయ భాష సంస్కృతి సంప్రదాయాలు ప్రాచుర్యంలోకి తేవాలి

- గోండి భాష పదాల మూలాలను గుర్తించాలి
- ఎంఎల్‌సి డా.తెల్లం వెంకట్రావు




ప్రజాపక్షం/భద్రాచలం : ప్రాంతాలు వేరైనా ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మాట్లాడే భాష విధానం ఒక్కటేనని ప్రాంతాన్ని బట్టి భాషలు మారినా అర్థం మాత్రం ఒక్కటిగానే ఉంటుందని ఎంఎల్‌సి డా.తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన భవన్లో ఏర్పాటు చేసి గోండి కోయ గోత్రాల జెండాకు పూజలు నిర్వహించి ఆదివాసీ మహనీయుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోండి కోయ భాష సంస్కృతి సంప్రదాయాలు ప్రాచీనమైనవి అన్నారు. వాటికి అధికారిక గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రపంచ స్థాయిలో ప్రాచుర్యం కల్పించేందుకు పదాలు అక్షరాలు భాషా మూలాలను గుర్తించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో నివశిస్తున్న గిరిజనుల తెగల ప్రతినిధులు ఐక్యంగా కృషి చేస్తే భాషకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని చెప్పారు. అనంతరం ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని, వారి భాష సంస్కృతికి సరైన గుర్తింపు లభించక పోవడం వల్ల అంతరించే ప్రమాదం ఉందన్నారు. తమ భాషను పరిరక్షించుకోవడం కోసం చేపడుతున్న ఈ యత్నం అభినందనీయం అన్నారు. ఇందుకు భద్రాచలం ఐటిడిఏ సంపూర్ణ మద్దతు సహకారాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం ఆదివాసీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు, ఏటిడిఓ రాధమ్మ, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, వర్క్‌షాప్ కన్వీనర్ మడవి నెహ్రూ, తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సాపురంలో సమగ్ర అభివృద్ధిపై అవగాహన



ప్రజాపక్షం/ములకలపల్లి: నర్సాపురం గ్రామంలో ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజం, పర్యావరణ సమగ్ర అభివృద్ధిపై రైతులు, గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సుమారు 90మంది రైతులు పాల్గొన్నారు. జీవనోపాధి అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణను సమన్వయంతో చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామ ప్రజలే తమ అభివృద్ధికి నాయకత్వం వహించేలా కమ్యూనిటీ భాగస్వామ్యం, నాయకత్వం బలోపేతం చేయాలని సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అనుసంధానం చేయడం ద్వారా స్థిరమైన, సమగ్ర అభివృద్ధి సాధించవచ్చని సమావేశంలో చర్చించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# రక్తదానం ప్రాణదాతగా నిలుపుతుంది

- సేవా భావంతో యువత ముందుకు సాగాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని ఏఐవైఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్‌కె ఫహీమ్ దాదా అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, సిపిఐ జిల్లాకార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా జన్మదినాన్ని సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఫహీమ్ దాదా మాట్లాడుతూ యువత నిత్యం సేవాదృక్పథంతో సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. గాంధీజీ బోధించిన సేవ త్యాగ నిరతిని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా ఇలాంటి సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఆస్పత్రిలో నిరుపేద రోగులకు అత్యవసర సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోకుండా చూసేందుకు ఈ రక్తదాన శిబిరం ద్వారా అందించిన రక్త ఉపయోగ పడాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లోనూ యువతను ఐక్యం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు విస్తృతంగా సమాజసేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. రక్తదానం చేసిన వారిలో ఖయ్యూం, ఎండి జావేద్, కొయ్యడ రవి, శ్రీకాంత్, రౌతు సురేష్ మోతె కృష్ణ బాబా దాసరి శివ తదితరులున్నారు.

# ఘనంగా వీబీజీ రామ్‌జీ గ్రామసభ



ప్రజాపక్షం/దుమ్ముగూడెం: గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ మడకం సారక్క అధ్యక్షతన వీబీజీ రామ్‌జీ గ్రామసభ నిర్వహించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యమిస్తూ పరిష్కార మార్గాలు చూపడమే గ్రామసభ లక్ష్యమని సర్పంచ్ సారక్క తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పారదర్శక పాలనతో సమగ్ర గ్రామాభివృద్ధి సాధించే దిశగా పంచాయితీ పని చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అచ్చే మల్లికార్జునరావు, గ్రామస్తులు మట్టా శివాజీ, కణితి సమ్మయ్య, కనుబుద్ది దేవా, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



ప్రజాపక్షం/చుంచుపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన విషాద ఘటన చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయితీ పరిధిలోని హనుమాన్ ఆలయం సమీపంలోని ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం వేపలగడ్డకు చెందిన రొంకు సత్యనారాయణ (27) హైదరాబాద్‌లోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వర్క్‌ఫ్రం హోమ్‌లో భాగంగా స్వగ్రామానికి వచ్చిన సత్యనారాయణ గురువారం రాత్రి పనినిమిత్తం కొత్తగూడెం వచ్చి, అర్ధరాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై తిరిగి ఇంటికి బయలుదేరాడు. విద్యానగర్ కాలనీ హనమాన్ ఆలయం సమీపంలో ఎదురుగా వచ్చిన కుక్కన తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో సత్యనారాయణ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. చేతికందిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# జింకలగూడెంలో కార్డెన్ అండ్ సెర్చ్





ప్రజాపక్షం/బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున జింకలగూడెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసులు ప్రతి ఇంటిని తనిఖీ చేసి అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలపై ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని కారణంగా 40 వాహనాలను సీజ్ చేశారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా, పశువుల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని, వాటి పేరుతో ఎవరినీ హింసించరాదన్నారు. వాహనదారులు పత్రాలు వెంట ఉంచుకోవడంతో పాటు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఆపరేషన్‌లో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపాడు ఎస్ఐలు మేడ ప్రసాద్, నాగభిక్షం, రామ్మూర్తి, పాల్వంచ టౌన్ ఎస్ఐలు నాగరాజు, విజయ, రూరల్ ఎస్ఐ సురేష్, ములకలపల్లి ఎస్ఐ మధుప్రసాద్, డాగ్ స్క్వాడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజుపేటలో బెల్ట్ షాపుల మూసివేతకు తీర్మానం




ప్రజాపక్షం/కూసుమంచి: గాంధీ జయంతి సందర్భంగా కూసుమంచి మండలం రాజుపేటలో సర్పంచ్ బానోత్ మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సంక్షేమం, యువత భవిష్యత్తు, ఆరోగ్యకర వాతావరణంపై చర్చించి గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయాలని తీర్మానించారు. యువత మద్యానికి దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, అభివృద్ధి వైపు దృష్టి సారించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యపాన నియంత్రణతో కుటుంబాల్లో సంతోషం, గ్రామంలో ప్రశాంతత నెలకొంటుందని గ్రామసభలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు రాములు, జానిమియా, కె మహేష్, లక్ష్మీ, దేశిరాం, అశ్విని, గ్రామ పెద్దలు టి శ్రీను, కోట రాంకీ, వీరభద్రం, చారి, నర్సీరెడ్డి, ఎస్ వెంకన్న, వెంకటరామయ్య, నరసయ్య, పంచాయితీ కార్యదర్శి ముత్యాలరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం హేమలత, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



ప్రజాపక్షం/ఇల్లందు: మహాత్మాగాంధీ 157వ జయంతి సందర్భంగా గాంధీచౌక్‌లోని ఆయన విగ్రహానికి సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే సారయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. దేశంలో మతసామరస్యం, లౌకికవాద పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో మతసామరస్యం, లౌకికవాదం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. కే సారయ్య, టౌన్ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరివి సుందర్, శ్రీనివాసరెడ్డి, మాలోత్ హరిసింగ్, వల్లల రాజమౌళి, డాక్టర్ రమేష్, విజయ్‌కుమార్, పేరయ్య, రాజయ్య, ఇబ్రహీం, ఆలం శ్రీను, బల్లెం జనార్ధన్, సముద్రాల తిరుమల్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తొందరపడి ఒక రోజు ముందే..

**-గురువారమే గాంధీ జయంతిని నిర్వహించిన అధికారులు**
**-శుక్రవారం బొమ్మ తిప్పేసి...**

**ప్రజాపక్షం/ వైరా :** తొందరపడి ఒక కోయిల ముందే కూసింది అన్న నానుడి అందరికీ తెలిసిందే. కానీ గాంధీ జయంతి రోజు కార్యాలయానికి రావాల్సి వస్తుందని అధికారులు ఒక రోజు ముందే గాంధీ జయంతిని నిర్వహించిన ఘటన వైరాలో చోటు చేసుకుంది. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని అక్టోబర్ రెండున జరుపుకుంటాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ఈ ఏడాది గాంధీ జయంతి శుక్రవారం కాగా వైరా మండల పరిషత్ కార్యాలయంలో మాత్రం గురువారం నిర్వహించారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా సెలవు దినం కావడంతో సెలవు రోజు వచ్చి గాంధీ జయంతిని నిర్వహించడం ఎందుకు అనుకున్నారో ఏమో గురువారమే పూలమాలలు వేసి ఫోటోలు దిగి శుక్రవారం జరిగినట్లుగా చూపించే ప్రయత్నం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో యుడిసిగా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఇలా జరిగిందని ప్రచారం జరుగుతుంది. అక్టోబర్ రెండున నిర్వహించాల్సిన జయంతిని అక్టోబర్ ఒకటిన నిర్వహించిన అధికారులపై తగు రీతిలో చర్యలు తీసుకోవాలని గాంధీజీ అభిమానులు కోరుతున్నారు. వైరా ఎంపిడివోగా చింతకాని ఎంపిడివో చుంచు శ్రీనివాసరావు ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన చింతకాని మండలంలో గాంధీ జయంతి కార్యక్రమంలో ఉండడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా వైరా మండల పరిషత్ యూడిసి శ్రీనివాసరెడ్డిని పురమాయించినట్లుగా సమాచారం.



# అక్టోబర్ 8న ఖమ్మంలో భారీ ర్యాలీ



**-ఈనెల ఎనిమిది వరకు నిరసన కార్యక్రమాలు**
**-అఖిలపక్షం నేతలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎలక్షన్ కమిషన్ తీరును నిరసిస్తూ ఇండియా కూటమి, అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈనెల ఎనిమిదిన ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు అఖిలపక్షం నేతలు తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అఖిల పక్షం నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని అధికార బిజెపి ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. ఓట్లర్ల ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ఎన్నికల సంఘం తీరును, మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈనెల రెండు నుంచి ఎనిమిది వరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మూడు, నాలుగు తేదీల్లో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈనెల ఐదు, ఆరు, ఏడు తేదీల్లో ఖమ్మం నగరంతో పాటు మండల, గ్రామ స్థాయిలో గోడప్రతులు, పాంప్లెట్లు, మైకుల ద్వారా ఎలక్షన్ కమిషన్ అక్రమాలను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపడతామన్నారు. అక్టోబర్ ఎనిమిదిన ఉదయం 10 గంటలకు ఖమ్మం పెవిలియన్ మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు పది వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ బిజెపి తొత్తుగా మారి ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నారని అఖిలపక్షం నేతలు ఆరోపించారు. తక్షణమే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ పోరాటంలో ప్రజలు, యువత భారీగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్, బాగం హేమంతరావు, నున్నా నాగేశ్వరరావు, నాగండ్ల దీపక్ చౌదరి, ఆవునూరి మధు, ఆవుల అశోక్, గోపాని శంకర్, ఎన్. తిరుమలరావు, రవిమారుత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో, ప్రధాన రహదారి వద్ద గల గాంధీజీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాట నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా శాంతియుత, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, వైద్య సిబ్బందికి క్యాంటీన్ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ నరసింహా, మున్సిపల్ చైర్పర్సన్ రిహానా బేగం కమల్ పాషా, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దోమ ఆనంద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు



మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్, ఇనపనూరి కుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బొంతు వేణు, సుమలత, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో వైరా గాంధిచౌక్‌లో మహాత్మాగాంధి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధిజి చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. గాంధిజి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు స్వాతంత్ర్య ఫలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జి గ్రంధి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గాంధిచౌక్‌ను గాంధి పార్క్‌గా అభివృద్ధి చేయాలని, చుట్టుపక్కల వ్యాపారులకు శాశ్వత షాపులు నిర్మించి ఇవ్వాలని, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు దీనిపై చైర్‌పర్సన్ కాపా చంద్రకళ స్పందిస్తూ గాంధి పార్క్ పరిసరాలను త్వరలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్‌బోళ్ళ గంగారావు, గ్రంధి ప్రవీణ్‌కుమార్,మిట్టపల్లిరాఘవరావు, మిట్టపల్లినాగేశ్వరరావు, సిద్దంశెట్టిసీతారాములు, పెనుగొండు ఉపేంద్రరావు, పెనుగొండ రామారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కర్‌రావు, తిరుపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి

**-కలెక్టర్ దివాకర టిఎస్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గాంధీజీ అడుగు జాడల్లో నడవడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ దివాకర టిఎస్ గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అహింసా, సత్యం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి ప్రపంచానికే గాంధీజీ ఆదర్శంగా నిలిచారన్నారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు కాలతీతమైనవని నేటి సమాజానికి ఆయన మార్గదర్శకత్వం ఎంతో అవసరం అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, పారిశుధ్యం (స్వచ్ఛత) సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి, ఉప కోశాధికారి వేలాద్రి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ జయంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన యుగ పురుషుడు గాంధీజీ అన్నారు. మహాత్మా గాంధీ ఒక వ్యక్తి కాదన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి సత్యం, అహింసా, సత్యగ్రహం అనే మూడు శాంతియుత మార్గాలతో దేశ ప్రజలను ఏకం చేసి తెల్ల దొరలను గడగడలాడించారన్నారు. ఆయన సిద్దాంతాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, కొండబాల కోటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్ బాబా, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు , నాయకులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్ అధ్యక్షునిగా కోటేశ్వరరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెడ్డిబోయిన కోటేశ్వరరావును నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం రెడ్డిబోయిన కోటేశ్వరరావు 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రావూరి కరుణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు రావూరి సైదుబాబు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువతో సత్కరించారు. తనపై నమ్మకంతో 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించేందుకు సహకరించిన రావూరి సైదుబాబుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అందరిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని తెలిపారు.

# తాళ్లపల్లి ఆశయ సాధనకోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/చింతకాని :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ తాళ్లపల్లి రాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రొద్దుటూరు గ్రామంలో తాళ్లపల్లి రాములు వర్ధంతి సందర్భంగా రాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం నైజాం పై పోరాటం చేసి అనేక మంది కమ్యునిస్టులు ప్రాణత్యాగం చేశారన్నారు. వారిలో తాళ్లపల్లి రాములు చేసిన మరువలేనిదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే తాళ్లపల్లికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. నేటి యువత రాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేబ్రోలు ఇంద్రసేన, సిపిఐ నాయకులు తాళ్లపల్లి అజయ్ కుమార్, షేక్ పుల్లా సాహెబ్, కోటయ్య, సిద్దా సాహెబ్, రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గాంధిచౌక్ వద్ద ఉన్న మహాత్మాగాంధి విగ్రహానికి 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ గాంధి జయంతి సందర్భంగా శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మాగాంధి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మాగాంధి అహింస, సత్యాగ్రహం, సత్యం అనే సిద్ధాంతాలతో దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధిజి ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి, ఐక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, వజినేపల్లి చక్రవర్తి, కోళ్ళ రాంబాబు, యంద్రపూడి శివశంకర్ తదితరులు పాల్గొని మహాత్మాగాంధికి నివాళులు అర్పించారు.

# సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల శంఖారావం

- అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి
- పాలకులు సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ టియూడబ్ల్యూజె ఐజేయూ ఆధ్వర్యంలో సమర శంఖారావం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు జాగు వెంకటరత్నం, జునుమాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, రైల్వే స్టేషన్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలతోర్యాలీగా చేరుకుని అమరవీరుల స్థూపం వద్ద పూల మాలలు సమర్పించారు. అనంతరం సూపర్‌బజార్ మీదుగా ఐడిఓసి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను గాలికొదిలేశాయని, ఏ ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లపాటు జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న విలేకరులకు ప్రభుత్వం బిపిఎల్ కోటాలో ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు నిర్వహించిన ఈ సమరశంఖం కార్యక్రమానికి సిపిఐ కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జైభీమ్ పార్టీల ప్రతినిధుల కార్యకర్తలతో పాటు ప్రజా సంఘాల నేతలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, నాగచంద్ర, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు పందా సత్యానంద్, శంకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు అబ్బురామ్, కార్యదర్శి నక్క శ్యామ్‌సన్, పినపాక నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, జులూరుపాడు మండల కార్యదర్శి సిహెచ్ నర్సింహారావు, జిల్లా, డివిజన్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలంలో :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సంకర శంఖం భద్రాచలంలో విజయవంతమైంది. టియూడబ్ల్యూజే ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు బిలిపిల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరిప్రసాద్‌తో పాటు జిల్లా, డివిజన్ల కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజా కిరణ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ప్రభుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి కృష్ణ, డివిజన్, నియోజకవర్గ, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం వాడ, వాడన ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్, స్వచ్ఛంధ సంస్థల కార్యాలయాలలో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, చావా గణపతి, రావెళ్ల కృష్ణ,కడియాల నరేష్, సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వేణు, ఇరగదిండ్ల నాగరాజు, బోయిన నరసింహారావు, రాజబాబు, వీరబాబు, హుస్సేన్, కమలాకర్, బ్రహ్మం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# హామీలకే పరిమితమైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రజా సమస్యలపై నిత్యం కలంతో పోరాడుతూ.. పాలకుల దృష్టికి ప్రజల కష్టాలను తీసుకెళ్తున్న జర్నలిస్టుల సొంతింటి కల మాత్రం ఏళ్ల తరబడి హామీలకే పరిమితమవుతోంది. ప్రభుత్వాలు మారుతున్నా.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్న హామీలు అమలుకు నోచుకోవడం లేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల జీవితాల్లో మాత్రం అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ సభ్యులు పెంటమళ్ల కోటయ్య, సీనియర్ జర్నలిస్టు అత్తులూరి హనుమంతరావు, నాయకులు రేగూరి శ్రావణ్‌కుమార్, మల్లెబోయిన ఉపేందర్,వడ్లమూడి వెంకటేశ్వర్లు, తుమ్మ ఉపేందర్, దుడ్డెల సంజయ్‌కుమార్, నంద్యాల శివాజీ, పంబా రవి, పి.సూర్య, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** దేశ సమగ్రతను ప్రజా స్వామ్య విలువలను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని మతోన్మాదం లేని సమాజ నిర్మాణంకోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్ సెంటర్లో తమ సామరస్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి దేశసమగ్రత ప్రజా స్వామ్యాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సభలో పాషా మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ఒక్క నిమిషం కూడా పోరాడని శక్తులు నేడు దేశభక్తి ముసుగులో విభజన రాజకీయాలు చేస్తూ లౌకిక పునాదులను దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. ఈ దేశ ఐక్యత, సద్భావన కోసం గాంధీజీ ప్రాణత్యాంగ చేస్తే అంబేద్కర్ సమసమాజం కోసం రాజ్యాంగాన్ని అందిస్తే నేటి పాలకులు ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ మధ్య యుగాలవైపు నడిపించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం సిబిఐ ఇడి వంటి రాజ్యాంగబద్ద స్వతంత్ర సంస్థలను రాజకీయ కీలుబొమ్మలుగా మార్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశాన్ని ముక్కలు కానివ్వబోమని, ఎర్రజెండా ఆధ్వరలో సమైఖ్యత కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేశారని, శాస్త్రీయపద్దతుల్లో దేశాన్ని ముందుకు నడిపించేందుకు నవతరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాయమాటలను నమ్మకుండా నీట్ వంటి అక్రమాలపై గళమెత్తి హక్కుల పరిరక్షణకు ఏకం కావాలన్నారు. సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మేయర్ మూడ్ గణేష్ నాయకులు కంచర్ల జమలయ్య, వి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళీ, భూక్య ధ్రస్తు, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్‌కే ఫహీమ్, కందులు భాస్కర్, కొమారి హన్మంతరావు, వి.పద్మజ, రత్నకుమారి, శాంతి శ్రీ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల రాములు, ఎండి యూసుఫ్, బండి నర్సింహా, బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, సత్యనారాయణాచారీ, మండల రాజేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, యాంద్ర మహేష్, జనార్ధన్, నిమ్మల రాంబాబు, గిరి షాహీన్, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** స్థానిక సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవనంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యాలయంలో మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి పూర్ణచందర్‌రావు, ప్రజా సంఘాల నాయకులు శనిగారపు శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, లాల్‌పాషా, ఆదినారాయణ, కే. క్రిష్ణ, ఇరుకు రామారావు, వగ్గెల పద్మ, రాములు, శ్రీను, తాటి నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాబీర్ పాషా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా జన్మదినాన్ని పురస్కరించుకుని సుజాతనగర్ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలోని ఆయన నివాసంలో సాబీర్ పాషాను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, భూక్యా దశ్రు, జక్కుల రాములు, వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, మేకల వెంకటేష్, గడ్డం రాజేందర్, నాగరాజు, వెంకన్న, కాట్రవుల రాములు, దండు సురేష్, అనిల్ పాల్గొన్నారు.

# మహాత్ముడి జీవితం ప్రపంచానికి ఆదర్శం



**ప్రజాపక్షం/పాల్వంచ :** అహింసా మార్గాన్ని ఎంచుకొని ఎంతటి విజయాలనైనా సాధించవచ్చని నిరూపించిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావులు అన్నారు.మహాత్మా గాంధీ జయంతి సంధర్భంగా సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితిల పిలుపులో భాగంగా పాల్వంచలో శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో మత సామరస్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతాలు, కులాల మద్యన చిచ్చులు పెట్టి తమ పబ్బం గడుపుకోవటానికి విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. దేశ సమగ్రతను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని,మతోన్మాదం లేని నవసమాజ నిర్మాణం కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు.దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన నాటి మహనీయులను మరవద్దని, వారి ఆశయాలను సాధించేందుకు భారత పౌరులుగా పునరంకితం కావాలని చెప్పారు. నాటి స్వాతంత్ర సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా నేటి పాలకులు పాలన సాగించడం లేదని విమర్శించారు.ఏండ్లు గడుస్తున్నా స్వాతంత్ర పోరాట ఫలాలు పేదల దరిచేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నేరపూరిత నిర్లక్ష్యం వలన అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు ప్రజలు చైతన్యవంతం కావాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. దీని కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసే బాద్యతలను స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు,నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, డి. చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, జకరయ్య, ఆదినారాయణ, కిరణ్ కుమార్, క్రిష్ణ, రామారావు, మోహన్, మెంకటేశ్వర్లు, లాల్‌పాషా, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడిగా చాపలమడుగు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** టియుడబ్ల్యూజే (ఐజేయు) జూలూరుపాడు మండల అధ్యక్షుడిగా చాపలమడుగు నరసింహారావు ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. జూలూరుపాడు మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు బాదావత్ హథీరాం, ప్రధాన కార్యదర్శి సంఘం నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్కే బుడెన్ పాషా, కోశాధికారిగా అన్నవరపు జశ్వంత్, ప్రచార కార్యదర్శి రత్నకుమార్, కమిటీ సభ్యులుగా కాసిమల్ల సురేష్, తంబర్ల నరసింహారావు, ఎస్కే సమీర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొలిపాక చంద్ర శేఖర్, మోదుగు ప్రభాకర్, మోదుగు ఆదాము, ఐజెయు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాలో సభ్యులు తంబర్ల పుల్లారావు, బాపట్ల మురళి, ఆరెబోయిన కృష్ణ ప్రసాద్, బూరం రమేష్, కంచపోగు నరసింహారావు, మంద లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

-ప్రభుత్వం స్పందించకుంటే దశల వారి పోరాటం
-టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద శాంతియుత ఆందోళన









**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నాయని టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ ఆరోపించారు. వివక్షా పూరిత వైఖరిని అవలంభిస్తున్న ఈ ప్రభుత్వాలు ఇప్పటికైనా జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయాలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) పిలుపు మేరకు ఖమ్మంలో శుక్రవారం జెడ్పిలోని గాంధీ విగ్రహం వద్ద శాంతియుత ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైరా రోడ్డు మీదుగా జెడ్పి వరకు ప్రదర్శన నిర్వహించారు. శాంతియుత ఆందోళనను ఉద్దేశించి వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు మీడియా స్వేచ్ఛ హరించబడుతుందని మీడియాపై దాడులు పెరుగుతున్నాయన్నారు. పాలకులు దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడంతో దాడులు మరింత పెరుగుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, వేతనం లేకుండా పోయిందని జర్నలిస్టులకు వేతన బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని వేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా నగదు రహిత వైద్యాన్ని అందించేవిధంగా హెల్త్ కార్డులను అందిస్తామని చెప్పినప్పటికీ మూడేళ్ల గడిచినా నేటికీ ప్రభుత్వం హెల్త్ కార్డుల గురించి కనీస ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలాలను కేటాయించాలన్నారు. మండలాల్లో, జిల్లా కేంద్రంలో అనేక దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే దశల వారీ పోరాటం చేపడతామని అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణ ఐజెయు ఆధ్వర్యంలో చేపడతామని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. జర్నలిస్టుల ఆందోళనకు ముందే ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. అక్రిడేషన్ల గడువు ముగిసి నెలలు గడుస్తున్నా ఇంకా కొంత మందికి అక్రిడేషన్లు ఇవ్వలేదని వెంటనే అక్రిడేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియాజిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి పసులూరి మహేందర్, నగర కార్యదర్శి జనార్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకులు మోహినుద్దీన్, పి. సత్యనారాయణ (సూర్య), యేగినాటి మాధవరావు, మేడి రమేష్, గోసుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, పోటు శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాసరావు, రజని కుమార్‌రెడ్డి, ఉపేందర్, రామారావు, మల్లికార్జున్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) యూనియన్‌లో పలువురు చేరారు. వారికి యూనియన్ బాధ్యులు కండువలు కప్పి స్వాగతించారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు అందజేశారు.

# బిజెపి జేబు సంస్థగా ఎన్నికల సంఘం

-ద్రోహనికి పాల్పడ్డ కమిషనర్‌ను తొలగించాల్సిందే..

-సిపిఎ, సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజాస్వామ్య దేశంలో అత్యంత కీలకమైన ఎన్నికల సంఘాన్ని తన జేబు సంస్థగా మార్చుకుని బిజెపి సానుకూల ఫలితాలను సాధిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సిపిఎ నేతృత్వంలో సంతకాల సేకరణలో భాగంగా శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కొత్తబస్టాండ్ వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో పరపతి కోల్పోయిన బిజెపి ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని గెలిచిందన్నారు. ఎన్నికల ప్రధాన అధికారిగా దేశ చరిత్రలో ఎవరు తలపెట్టని ఒక ద్రోహానికి జ్ఞానేష్‌కుమార్ పాల్పడ్డారని ఆయనను తక్షణం పదవి నుంచి తొలగించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. అతనితో పాటు ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలను విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, తాటి నిర్మల, సైదా, బోడ వీరన్న, మామిడి కిరణ్ పాల్గొన్నారు.

# క్యాష్‌లెస్ వైద్య సేవలకై జర్నలిస్టుల పోస్టుకార్డు ఉద్యమం





**ప్రజాపక్షం/ తల్లాడ :** మహాత్మా గాంధీ జయంతి స్ఫూర్తితో తల్లాడ మండల జర్నలిస్టులు వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జర్నలిస్టులకు నిలిచిపోయిన క్యాష్‌లెస్ వైద్య సేవలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తల్లాడలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు అనంతరం తమ డిమాండ్లతో కూడిన పోస్టుకార్డులను ప్రదర్శించారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చొరవ చూపాలి...**

సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాలకులు నిర్లక్ష్యం వీడాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) తల్లాడ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఐజెయు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా తల్లాడలో వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో దాసరి శ్రీనివాసరావు, గొర్ల బాబూరావు, దేవళ్ల ఉపేంద్ర, ఐనసపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొర్ల నర్సింహారావు, గొల్లమందల ప్రేమ్‌కుమార్, కాంపాటి రవి, కొత్తపల్లి విజయ్, రేగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత

-ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ తరుపున చేయూతనందిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్, ఎన్‌జిపిఏటి ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం కృషి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన బిపిఈడి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి రామదుగు నరేందర్‌కు రూ. 20వేల చెక్కును, జ్ఞాపికను సీనియర్ పెన్షనర్ రామానుజ స్వామి, ట్రస్ట్ సభ్యులు పరిశ లక్ష్మి రాజ్యంతో కలిసి ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించి చేయూత నందించాలన్నారు. ట్రస్ట్ తరుపున నిరుపేద విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సహాయం పొందిన వారు కూడా ఉన్నత స్థితిలోకి వచ్చిన తర్వాత తమ వంతు సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిపిఏటి జిల్లా నాయకులు రాయల రవికుమార్, గుర్రాల శ్రీనివాసరావు, కసవర్తి వెంకటేశ్వర్లు, కొలికొండ శరత్‌బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, కసవర్తి నాగప్రసాద్, వీరభద్రరావు, ఎండి రహీముద్దీన్, వి. శివకుమార్, దేవిప్రసాద్ పాల్గొన్నారు.

# వన్యప్రాణి సంరక్షణపై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల రెండు నుంచి ఎనిమిది వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా తల్లాడలో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా సత్తుపల్లి అటవీ డివిజన్ పరిధిలోని తల్లాడ రేంజ్‌లో ఉన్న కనకగిరి రిజర్వు ఫారెస్టులోని వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే అవగాహన బ్రోచర్‌ను అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ తల్లాడ మండల రెవెన్యూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వన్య ప్రాణుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీ రేంజ్ అధికారి జి. ఉమా ఆధ్వర్యంలో తల్లాడలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో అటవీశాఖ సిబ్బంది పాల్గొని ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. కరుణాకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి అంబటి శ్రీధర్‌రాజు, అటవీ శాఖాధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగనివ్వం



**ప్రజాపక్షం/ తల్లాడ:** తల్లాడ మండలం మల్లవరం గ్రామ పంచాయతీ నందు చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అనే కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఎయిడ్ సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్‌తో కలిసి గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ గ్రామ పంచాయతీ అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో శ్రీధర్ రాజు హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ శాఖ ఏఈ, ఎఎన్ఎం,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్లకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/ తల్లాడ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ పట్టణంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించడం వంటి అనేక సేవలను అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యురాలు స్వర్ణలత, మండలప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



**ప్రజాపక్షం/మధిర:** గాంధి జయంతి సందర్భంగా మధిర మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధి చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధిజి చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవా స్ఫూర్తి మార్గాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చైర్‌పర్సన్, కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మున్సిపల్ కమీషనర్ సామ్యూల్‌పాల్, వార్డు కౌన్సిలర్‌లు డి.శిరీష, బి.రాజు, బి.రేవతి, జి.మాధురి, ఎన్.రాజ్యలక్ష్మి, వి.నాగేశ్వరరావు, బి.విజయకుమారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.